www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 డిసెంబర్ 2023

5

తూర్పుగోదావరి

డిఆర్‌డిఎ పీడీగా మూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు(డిఆర్‌డిఎ పీడీ)గా ఎన్‌విఎస్.మూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఉద్యోగ బాద్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాధవీలతను మర్యాదపూర్వకంగా కలిశారు. జాయినింగ్ రిపోర్టు అందించారు. ఇటీవల ప్రభుత్వం కల్పించిన ఉద్యోగోన్నతుల్లో భాగంగా ఆయన డివిజనల్ అభివృద్ధి అధికారిగా ప్రమోషనం పొందారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పథక సంచాలకులుగా ప్రభుత్వం ఆయన్ని నియమించింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు మూర్తికి అభినందనలు తెలిపారు.

ఆటలే ముఖ్యమా...ఆందోళనలు పట్టవా...

- నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర'
- ఓ వైపు అంగన్‌వాడీలు, ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె
- నేటి నుంచి వారి బాటలోనే మున్సిపల్ కార్మికులు
- అయినా పట్టించుకోని సర్కారు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

పదిహేను రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెలో ఉన్నారు. సమగ్రి శిక్ష ఉద్యోగులూ అదే బాట పట్టారు. నేటి నుంచి మున్సిపల్ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సైతం నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. ఉద్యోగుల, ఉపాధ్యాయులు సమస్యలు పోరాడుతూనే ఉన్నారు. కాని ఇవేమీ పట్టనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుంది. సమస్యలను పరిష్కరించకుండా 'ఆడుదాం ఆంధ్ర'ను పట్టుకుని వేలాడుతోంది. ఎలాగైనా దీన్ని విజయవంతం చేయాలని ఆదేశాలు సైతం జారీ చేసింది.

ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు 'ఆడుదాం ఆంధ్ర' పర్యవేక్షణ బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. అంగన్‌వాడీ టీచర్లు, పొదుపు సంఘాలు, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల్లోళ్ల అర్హులైన వారిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వాలంటీర్లు తీవ్ర ఒత్తిడి తెచ్చారనే విమర్శలున్నాయి. లేకుంటే అమ్మఒడి, జగనన్న చేయూత, జగనన్న తోడు, జగనన్న విద్యా వసతి దీవెన లాంటి పథకాలకు అనర్హులవుతారని వాలంటీర్లు భయభ్రాంతులకు గురి చేశారని పలువురు చెబుతున్నారు.

జిల్లాలోని 19 మండలాల్లో 1,74,953 మంది క్రీడాకారుల పేర్లు నమోదు చేశారు. పురుషులు 1,07,184 కాగా మహిళలు 67,769 మంది ఉన్నారు. క్రికెట్ పోటీలకు 66,009 మంది, బాడ్మింటన్ పోటీలకు 19,239 మంది, వాలీబాల్ పోటీలకు 35,422 మంది, కబడ్డీకి 35,939, ఖోఖోకు 36,063 మంది హాజరు కానున్నట్లు క్రీడాప్రాధికార సంస్థ గణాంకాలు చెబుతున్నాయి. గ్రామ, వార్డు ప్రతి సచివాలయ పరిధిలో 250 మంది పేర్లు నమోదు లక్ష్యంగా వాలంటీర్లకు బాధ్యతలు అప్పగించారు. ప్రజల్లో ఆసక్తి ఉత్సాహం ఉన్నా లేకున్నా ఆడాల్సిందే అని ఎట్టకేలకు లక్ష్యాన్ని పూర్తి చేశారు. ప్రజలను ఆకట్టుకునేందుకు వేసిన ఓ ఎత్తుగడలో భాగంగానే నగదు బహుమతులను ప్రకటించారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

ఆకులు తింటూ అంగన్‌వాడీల నిరసన

చాగల్లులో ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లు

ఆటలు సరే.. సమస్యల సంగతేంటి?

అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వేయి అదనంగా ఇస్తామని వాగ్దానం చేసి నాలుగేళ్లయినా అమలు చేయలేదు. దీంతో ఆందోళనకు దిగారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, భద్రత కల్పించాలని ఎస్ఎస్ఎ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. వీరు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు కొనసాగించాలని, మహిళలకు మెటర్నిటీ సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణిస్తే.. ఆ కుటుంబంలో మరొకరికి ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలని, ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు.

ఉద్యోగులలో అత్యధిక సంఖ్యలో ఉండే ఉపాధ్యాయులు సైతం సిపిఎస్ రద్దు చేయాలని ఇప్పటికే దశల వారీ ఆందోళనలను నిర్వహిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, విఆర్ఎలు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం పరిష్కార దిశగా చొరవ చూపటంలేదు. ఆటలపై ఆసక్తి చూపకున్నా వాలంటీర్లపై ఒత్తిడి తెచ్చి మరీ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించింది. నేటి నుంచి ఆడుదాం ఆంధ్రాకు సన్నద్ధమైంది.

ఈ పరిస్థితుల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆటలకు వ్యతిరేకం కాదని, అయితే ఎటూగాని సమయంలో ఆడుదాం ఆంధ్ర అంటూ ఇంత ఖర్చు పెట్టడం సబబు కాదనే వాదనలు ఉన్నాయి. మార్చి, ఏప్రిల్‌లో టెన్త్, ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ఉపాధ్యాయులకు విద్యార్థులపై పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులు ఆటలకు సమయం కేటాయించే పరిస్థితి కూడా ఉండదు. ఈ కాస్త సమయం పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సరిపోతుంది. లేదంటే ఆ ప్రభావం ఫలితాలపై పడే అవకాశం లేకపోలేదని పలువురు అంటున్నారు.

నేటి నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

నేటి నుంచి మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు సమ్మెకు దిగనున్నారు. సమస్యలపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, వివిద రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా సర్కారులో ఎలాంటి స్పందన లేకపోవడంతో వారు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నారు.

ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో, పలు సభల్లో పాల్గొన్న జగన్ తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. కాని నేటికీ అమలు చేయలేదు. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా వారిని ఇంత వరకూ పర్మినెంట్ చేయలేదు. సమాన పనికి సమాన వేతనం ఎక్కడా అమలు కావట్లేదు. ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్ అందట్లేదు. పబ్లిక్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న చెత్త తరలించే వాహన డ్రైవర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మెయింటినెన్స్, పార్కులలో పనిచేసే కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ అందట్లేదు. జిఒ 38ను సవరించి కార్మిక శాఖ ప్రతిపాదన మేరకు వాటర్ సప్లై, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీర్మికులు, చైన్. దళం, డ్రైవర్లకు కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జీతాల చెల్లించాలని కోరుతున్నారు. సర్టిఫికెట్స్ లేవనే సాకుతో ఇంజినీరింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం, విలీన గ్రామాలు, కరోనా, వరదలు సమయంలో కొత్తగా తీసుకున్న కార్మికులకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని వారు కోరుతున్నారు. హెల్త్ అలవెన్స్, పట్టణాల విస్తరణ మేరకు సిబ్బందిని పెంచాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన వారి బిడ్డలకు ఉద్యోగాలు, స్కూల్ స్వీపర్లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్ఎంఆర్ ఉద్యోగుల పర్మినెంట్, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి సరెండర్ లీవులు తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8న మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలం సురేష్‌కు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మికి, సి అండ్ డిఎంఎ పి.కోటేశ్వరావులకు యూనియన్ రాష్ట్ర నాయకత్వం సమ్మె నోటీసులు అందించింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి సమక్షంలో డిసెంబర్ 14న జరిగిన చర్చలలో ప్రధానమైన డిమాండ్లు పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్కు హెల్త్ అలవెన్స్ క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం తదితర డిమాండ్లపై స్పష్టమైన హామీ రాలేదు. దీంతో తప్పని సరిపరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని కార్మికులు చెబుతున్నారు. ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మేరకు 26వ తేదీ తెల్లవారుజాము నుంచి కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొనాలని, ప్రజలు మద్దతు ఇవ్వాలని నాయకులు కోరుతున్నారు.

పండుగ మీకు... పస్తులు మాకా..!

14వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
శిబిరాల వద్దే క్రిస్మస్ పండుగ

ప్రజాశక్తి- యంత్రాంగం

సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె జిల్లాలో కొనసాగుతోంది. క్రిస్మస్ రోజునా వారు సమ్మెలో పాల్గొన్నారు. సోమవారం నాటికి ఈ సమ్మె 14వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ప్లకార్డులను ప్రదర్శించారు. సమ్మె శిబిరం వద్దే క్రిస్మస్ కేకులు కట్ చేశారు. **రాజమహేంద్రవరంలో** అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. అంగన్‌వాడీలను రోడ్డుపాలు చేసిన జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ అన్నారు. సమ్మెలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరిపారు. కేకుపై 'పండుగ మీకు పస్తులు మాకా' అనే స్లోగన్ రాసి కేక్ కట్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజమండ్రి ప్రాజెక్టు అధ్యక్షులు కె.శారద మాట్లాడారు. 14 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం దున్నపోతుపై వాన పడిన చందంగా చోద్యం చూస్తుందన్నారు. లక్షలాది మంది లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నా సర్కారుకు పట్టడం లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గతంలో మాదిరిగానే మరల రోడ్లు పెట్టుకుని తిరిగేలా అంగన్‌వాడీలు చేస్తారని హెచ్చరించారు. ఇప్పటివరకు పోరాటం శాంతియుతంగా సాగిందని ఇకపై ఉధృతం అవుతాయన్నారు. సెంటర్ల తాళాలు పగలగొట్టి అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులకు అదనపు బాధ్యతలు అప్పగించినా, నిర్వహించలేక ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాణి, శేశారత్నం, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీలు చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. సమ్మెలో భాగంగా మానవహారం చేపట్టారు. అంగన్‌వాడీ నాయకులు కె.లక్ష్మి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్‌కి నిధులు మంజూరు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. సమ్మెలో నిరసన కార్యక్రమం మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి, కె.దమయంతి, ఎ.శ్రీదేవి, ఎస్.అరుణకుమారి పాల్గొన్నారు. **పెరవలి** మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరం కొనసాగుతోంది. ఈ సందర్భగా పలువురు మాట్లాడారు. 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలోనే క్రిస్మస్‌కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి కె.కృష్ణవేణి, సహాయ కార్యదర్శి బి.నాగవేణి, సెక్టార్ లీడర్స్ సిహెచ్.విశాలి వి.నిర్మలకన్యాకుమారి, బి.రామలక్ష్మి, పి.లక్ష్మీదుర్గ పాల్గొన్నారు. **గోకవరం** తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలకు టిడిపి నాయకులు సోమవారం మద్దతు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా వారు అంగన్‌వాడీలకు ఐదు కేజీల కేక్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యను పరిష్కరించాలన్నారు. సచివాలయం సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలను నడిపించడం తగదన్నారు. అంగన్‌వాడీలను బానిసలుగా చూస్తున్న ఈ సర్కారును త్వరలోనే ఇంటికి సాగనంపుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగరౌతు రామకృష్ణ, కన్నబాబు, పాలూరి బోసుబాబు, గునిపే భరత్, ఈది అశోక్, గూండా శివప్రసాద్, పోసిన ప్రసాద్ తదితరులు ఉన్నారు. **కొవ్వూరులో** క్రిస్మస్ రోజునూ అంగన్‌వాడీలు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సమ్మెను నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి నిరస తెలిపారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు మాట్లాడారు. అంగన్‌వాడీలను వైసిపి సర్కారు బానిసలుగా చూస్తుందన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. హామీలను అమలు చేయమని అడిగితే బెదిరింపులకు దిగుతుందన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్‌విఎల్.పుష్పవతి, బి.పద్మజ, ఎ.నరసమాంబ, వి.శ్రీదేవి, ఎన్.శాంత కుమారి, డి.అమరావతి, ఎమ్‌జిఎం.మహాలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో సమ్మె శిబిరం వద్ద క్రిస్మస్ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

పెరవలిలో...

చాగల్లులో...

కార్టూ'నిజం'



అసలు నేరస్తుల్ని వదిలేసి అడ్డమైన అక్రమ కేసుల్ని అమాయకులపై పెడితే.. ఏం సరిపోతాయ్!!!

కరాటేలో కడియం చిన్నారుల ప్రతిభ బేష్

ప్రజాశక్తి- కడియం

కరాటేలో కడియం చిన్నారులు చూపిసుత్ను ప్రతిభ భేష్ అని కడియం నర్సరీ మెన్ అసోసియేషన్ పూర్వపు అధ్యక్షులు, సత్యదేవా నర్సరీ అధినేతలు పుల్లా చంటియ్య, పుల్లా ఆంజనేయులు, ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు పుల్లా వీరవెంకటరావులు కితాబిచ్చారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు డాక్టర్ తలారి వాసు, కరాటే మాస్టర్ జానకి రాముడు అధ్వర్యంలో ఈ నెల10న సామర్లకోటలో జరిగిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం అభినందన సభ నర్వహించారు. సత్యదేవా కుటుంబం విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు కరాటే చిన్నారులు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. వారికి తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యదేవ కుటుంబ సభ్యులు పుల్లా పెద్దసత్యనారాయణ, చిన సత్యనారాయణ, వీర్రాజు, రామకృష్ణ, వీరబాబు, రాజశేఖర్ తదితులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా వేడుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గుంటూరు జిల్లా నుంచి మంగళవారం ప్రారంభిస్తారని, జిల్లా స్థాయి క్రీడా వేడుకలు రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జిల్లా స్థాయి వేడుకలను, నియోజక వర్గ, మండల, సచివాలయ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా నియోజక వర్గాల ప్రజా ప్రతినిధులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధుల ఆయా సచివాలయాల్లో జరిగే క్రీడా పోటీలను ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో పురుషులతో పాటు మహిళా క్రీడా కారులు పెద్ద ఎత్తున పాల్గొనేలా క్షేత్ర స్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ కె.మాధవీలత, మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎలు, జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, స్థానిక ప్రజా ప్రతి నిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన నున్నట్లు జిల్లా క్రీడా ప్రధాన శిక్షకులు .శేషగిరి తెలిపారు.

చాగల్లు : చాగల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బ్యాడ్మింటన్ పోటీలు, బుధవారం అరుంధతి కమిటీ హాల్లో వాలీబాల్ పోటీలు, గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం ఖోఖో పోటీలు, శనివారం ఎస్‌విఆర్‌కె స్కూల్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు జరుగుతాయని పంచాయతీ కార్యదర్శి ఎల్‌వి.రవికుమార్ తెలిపారు. వీటిని విజయవంతం చేయాలని కోరారు.

నిధుల లేమా? నిర్లక్ష్యమా?

ప్రజాశక్తి- కడియం

నిధులు లేమి కారణమా లేక నిర్లక్ష్యమా, దళిత వాడ అని చిన్న చూపో తెలీదుగాని అక్కడ స్థానికులు మాత్రం నెలలు తరబడి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దుళ్ల అంబేద్కర్ విగ్రహం ఎదురుగా గల దళితవాడ వీధిలో మండల పరిషత్ నిధులతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో కొంతమేర నూతన డ్రెయినేజీ నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. వీధి ప్రవేశమార్గంలో రోడ్డుకు అడ్డంగా డ్రెయినేజీ నిర్మించి పైన స్లాబ్ పరిచారు. దీంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే సిమెంట్ రోడ్డు కన్నా ఎత్తుగా డ్రెయినేజీని నిర్మించడంతో వాడకం నీరు పోయే మార్గం లేదు. దీంతో కొద్దిపాటి వర్షం వస్తే వీధి జలమయం అవుతుందని స్థానికులు చెబుతున్నారు. కొండనాలుకకు మందేస్తే,ఉన్ననాలుక ఊడింది అన్నచందంగా డ్రెయినేజీ నిర్మాణం జరిగిందని వారంటనున్నారు. సంబందిత అధికారులకు, స్థానిక పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కనీసం స్పందించట్లేదని తెలిపారు.

చప్టా లేకుండా వదిలేసిన డ్రెయినేజీ

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

పూర్తిగా కాలిపోయిన గృహం

ప్రజాశక్తి - సీతానగరం

సింగవరం నాగరత్నం కాలనీలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. సింగవరం కాలనీలో దాసరి సత్యనారాయణ రామలక్ష్మి దంపతులు కొడుకు, కోడలు మనవళ్లతో తాటాకింట్లో నివసిస్తున్నారు. సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పులు చెలరేగడంతో మంటలకు ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో సామగ్రితో పాటూ రూ.80వేల నగదు, బంగారు వస్తువులు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. వారు కట్టుబట్టలతో వీధిన పడ్డారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎదుర్లంక గ్రామ పంచాయితీ పరిధిలోని రామాలయంపేట గోదావరి ఒడ్డున సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడి వయసు 35 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై లేత ఆకుపచ్చ రంగు ఫుల్ హాండ్స్ షర్ట్, మెరూన్ రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

కొట్లాటపై కేసుల నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒక స్థలం సరిహద్దు వివాదంలో ఇరువర్గాలు ఘర్షణ పడి కొట్టుకుని గాయపరచుకున్న సంఘటనపై పోలీసు కేసులు నమోదు చేశారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన మట్ట ఈశ్వర్ విష్ణువర్ధన్ వర్గం వేముల వీర పేర్రాజు వర్గం స్థలం సరిహద్దు వివాదమై ఈ నెల 24 గొడవపడ్డారు. కవ్వింపు చర్యలకు పాల్పడి కొట్టుకుని గాయపరచుకున్నారు. ఒకరిపై ఒకరు సోమవారం ఫిర్యాదు చేసుకున్నారు. ఫిర్యాదులపై కేసులు నమోదు చేసినట్టు ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ మృతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కుమార రామ భీమేశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు అనారోగ్యంతో సోమవారం మెడికవర్ ఆసుపత్రిలో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా, కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలందించారు. అలాగే ఆయన తీసమణిని టిడిపి అభ్యర్థిగా పోటీ చేయించి కౌన్సిలర్‌గా గెలిపించారు. ప్రజారాజ్యం పక్షాన పెద్దాపురం ఎంఎల్ఎగా గెలిపొందిన పంతం గాంధీ మోహన్ విజయంలో కీలక పాత్ర పోషించారు. వైసిపిలో చేరిన ఆయన భీమేశ్వరాలయం ధర్మకర్తల మండలికి చైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందారు.

మట్టపల్లి మృతికి పలువురు సంతాపం

మట్టపల్లి రమేష్ బాబు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, మాజీ ఎంఎల్ఎ పంతం గాంధీ మోహన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి (బాబు), రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెష్, గోకిన సునేత్ర దేవి లతోపాటు పలువురు అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రమేష్ బాబు మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కోకనాడ శతాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - కాకినాడ

ఈనెల 28న కాకినాడ సూర్య కళామందిరంలో నిర్వహించే అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కోకనాడ మహాసభల శతాబ్ది ఉత్సవానికి కాకినాడ నగరం సిద్ధమయ్యింది. నగరంలో వివిధ కూడళ్లలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్స్, బ్రోచర్ల ద్వారా ప్రచారాన్ని చేపట్టారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 32 పాఠశాలలు కాలేజీల నుంచి సుమారు 130 వ్యాసాలు వచ్చాయని, వక్తృత్వ, దేశభక్తి గేయాల పోటీల్లో విజేతలకు 28న జరిగే కార్యక్రమంలో బహుమతులు అందించనున్నారు. వందేళ్ల క్రితం కాకినాడలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభల గ్రంధాన్ని మహాసభ రోజున ఆవిష్కరిస్తారు. ఈ మహాసభలకు కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, ఎపి శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ముఖ్య అతిథులుగా పాల్గొంటారని నిర్వాహక కమిటీ వెల్లడించింది. మహాసభల సమావేశానికి డాక్టర్ పి.చిరంజీవిని కుమారి అధ్యక్షత వహిస్తారన్నారు. స్వాతంత్రోద్యమ ఘట్టాలు గాంధీజీపై ఫోటో సెషన్ ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మహాసభ కార్యక్రమానికి కాకినాడ నగర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు చింతపల్లి సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

యానాం వార్తలు

సెలవులపై తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం ఇచ్చిన స్థానంలో సంక్రాంతి సెలవులుగా జనవరి 16, 17, 18, 19 తేదీల్లో సెలవులు ప్రకటించాలని ఉపాధ్యాయులు కోరినా అధికారులు పట్టించు కోకపోవడం విశేషం. సంక్రాంతి పండుగ సమయంలో విద్యార్థులు ఎవరు స్కూల్స్‌కి రారని, ఉపాధ్యాయ పని దినాలు వృధా అయినట్లేనని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కారైకల్, మాహే ప్రాంతాల్లో సెలవులు మార్చుకున్నారని, యానాంలో మాత్రం అతిపెద్ద పండుగైన సంక్రాంతికి సెలవులు ప్రకటించకపోవడంపై అంతరార్థం ఏమిటో తెలియడం లేదని పలువురు పేర్కొంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంక్రాంతికి సెలవులు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తున్నారు. డిసెంబర్ 26 నుంచి జనవరి 1 వరకు సెలవులు ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జనవరి 16, 17 తేదీలతోపాటు 18, 19 తేదీల్లో కూడా సెలవులు ప్రకటించాలని పలువురు కోరుతున్నారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - యానాం

యానాంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర మంత్రి ఎల్.మురుగన్, రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి, పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వం, పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్‌లు సోమవారం యానాం పర్యటించారు. స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునిస్వామి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యానాంలో నూతనంగా నిర్మించిన ఆయుష్ ఆసుపత్రిని, జిప్‌మెర్ ఆసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం యానాం ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల లబ్దిదారులకు పత్రాలను అందచేశారు. బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు ఆధ్వర్యంలో స్థానిక కె.జంక్షన్‌లో మాజీ పిఎం అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎంఎల్ఎ అశోక్ కేంద్ర మంత్రి బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతదేశ సార్వభౌమత్వానికి దేశ సమగ్రతకు, శాంతి సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నానాజీ

ప్రజాశక్తి - కరప

కుట్టు శిక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పంతం నానాజీ

కరవలో తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో కొత్తపేట ప్రాంతంలో జనసేన నాయకులు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ స్వగృహంలో ఏర్పాటు చేసిన కుటు శిక్షణా కేంద్రాన్ని జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పంతం నానాజీ సోమవారం ప్రారంభించారు. అనంతరం కరప గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. పాస్టర్ అబ్రహం శ్యామ్యూల్ పేత్ గాస్పల్ చర్చ్‌లో పంతం నానాజీ, ఆయన సతీమణి పంతం అరుణ, వారి కుమారులు సందీప్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ ప్రతినిధి చావ్వకుల సందీప్, జనసేన నాయకులు బోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, పేకెటి ప్రసాద్, భవాని శంకర్, పేపకాయల పవన్ కుమార్, పాల్గొన్నారు.

కాలినడకన వెళ్లిన దత్తాత్రేయ మాలదారులు

ఇరుమడులతో బయలుదేరిన మాలదారులు

ప్రజాశక్తి - యు కొత్తపల్లి

ఉప్పాడకి చెందిన దత్తాత్రేయ మాలదారులు సోమవారం పిఠాపురం దత్తాత్రేయ క్షేత్రానికి కాలినడకన బయలుదేరి వెళ్ళారు. ప్రతి ఏడాది గురుదత్త స్వామి బుజ్జి ఆధ్వర్యంలో దత్తాత్రేయ మాల ధరిస్తూ ఉంటారు. 41రోజులు కఠినమైన దీక్షను చేసిన మాలదారులు షిరిడి సాయి సేవ ఆలయంలో ఇరుముడులు కట్టుకుని శిరస్సుపై ధరించి పిఠాపురం దత్తాత్రేయ క్షేత్రానికి బయలుదేరి వెళ్లారు.

గోకవరంలో టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గోకవరం

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంఎల్ఎ జ్యోతుల

గోకవరం రెవెన్యూ కార్యాలయం ఎదురుగా పైలా శ్రీను ఇంటి వద్ద టిడిపి నూతన కార్యాలయాన్ని సోమవారం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలో మొదటిగా గోకవరం నుంచి ఎన్నికల శంఖారావం ఈ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా మొదలైందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం రాబోతుందన్నారు. అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో జగ్గంపేట నియోజకవర్గంలో త్వరలో భారీ సంఖ్యలో వైసిపి నాయకులు చేరనున్నారని తెలిపారు. అందుకుగాను ఆరు బస్సులను సిద్ధం చేశామన్నారు. ప్రజలలో మార్పు ఎప్పుడో మొదలైందని, ఇది జగన్ రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకూ న్యాయం జరుగుతుందని, అది చూసే బాధ్యత తనదేనన్నారు. పార్టీ కోసం కార్యాలయాన్ని సిద్ధం చేసిన పైలా శ్రీనివాస్‌ను నెహ్రూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తాం...

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

వృద్ధులకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాబోయే టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో 11 నెలలుగా నిర్విరామంగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులు అక్కిన సుదర్శన్ రావు ఆర్థిక సహాయంతో సోమవారం అన్నాక్యాంటీన్ ద్వారా భోజనంను సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. కొండబాబు, డి.సీతారామయ్య, జోగారావు, పాల్గొన్నారు.

కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్న నెహ్రూ

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం డ్రైవర్స్ కాలనీలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి పున్నప్రతిష్టాపనలో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సోమవారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు గోకవరం మండలం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాపూజీ స్కూల్లో ఘనంగా క్రిస్మస్

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం బాపూజీ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించామని కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చిన్నారులు క్రిస్మస్ తాత, దేవదూత వేషధారణలో అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు. తమ పాఠశాలలో అన్ని పండుగలను నిర్వహిస్తామన్నారు. క్రిస్మస్ సందర్భంగా వారికి ఆటపాటలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గోడివారి పేటలో జిజిఎంపి నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ప్రారంభించారు. దశలవారీగా గ్రామంలో రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్ చిన్నవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, పంచాయతీ వార్డు సభ్యురాలు గోడి ఆదిలక్ష్మి, వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు చిక్కం బాలయ్య, వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు, నడింపల్లి సుబ్బరాజు, కటారి శివశంకర్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో ఉన్న గ్రామదేవత శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు వేర్వేరుగా తమ పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి తోరాటి సీతామహాలక్ష్మీ, సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో భారీ అన్నదానం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం సాదిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదానం నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదానంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-మండపేట

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుంచి వచ్చేనెల ఆరో తేదీ వరకు గ్రామస్థాయిలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపిడిఒ ఐదం రాజు తెలిపారు. ఈ క్రీడలకు 268 టీముల ఏర్పాటుకు టార్గెట్ కాగా ఇప్పటివరకు 137 టీమ్‌లు రిజిస్ట్రేషన్ అయ్యాయని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు స్థానికంగా ఉండే సచివాలయంలో రిజిస్టర్ చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా భీమేశ్వర స్వామి పూజలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి జన్మ నక్షత్ర పూజలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి రుద్రాభిషేకం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు నిర్వహించిన ఈ పూజల్లో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మెట్ల సత్యనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ రావు వర్థంతి సందర్భంగా సోమవారం మెట్ల ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన లేని లోటు పార్టీకి తీరలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంఎల్ఎలు బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణ బాబు, జనసేన పార్టీ నాయకులు శెట్టిబత్తుల రాజబాబు, సర్పంచులు, ఎంపిటిసిలు కౌన్సిలర్లు ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

అంబాజీపేటలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

అంబాజీపేట మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావు వర్ధంతి సందర్భంగా అంబాజీపేట మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుపట్లను పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, నాయకులు గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయారావు, రవణం రాము, గుంటూరు మురళీకష్ణంరాజు, యడ్లపల్లి తుక్కియ్య, ఎ.సత్తిబాబు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం

తాళ్లరేవులో ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తాళ్లరేవు, ముమ్మిడివరం

మనుస్మృతి ప్రతులను స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కెవిపిఎస్, విజ్ఞాన కళా మండలి ఆధ్వర్యంలో దహనం చేశారు. మనిషిని మనిషిగా చూడని మను ధర్మ శాస్త్రం మాకొద్దంటూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేపట్టిన మనుస్మృతి ప్రతుల దహనంను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు విప్పర్తి శ్రీనివాస్, విశ్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు వడ్డి.ఏడుకొండలు మాట్లాడుతూ 1927 డిసెంబరు 25న అంబేద్కర్ దహనం చేశారని, ఆ రోజును మానవ హక్కుల దినోత్సవంగా జరుపుతున్నట్లు తెలిపారు. అఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.ఈశ్వరి భాయి, టేకుమూడి ఈశ్వరరావు, పులపకూర కృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

కుల వ్యవస్థకు కారణమైన మనుస్మతిని దగ్ధం చేసి, మానవ హక్కులను పరిరక్షించుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సీనియర్ నాయకుడు, సీనియర్ అడ్వకేట్ దొనిపాటి అంజనేయులు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో పలు అంబేద్కర్ సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన సోమవారం మనుస్మతి దహన దినాన్ని మానవ హక్కుల దినంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధ పార్కు అవరణ నుండి జాతీయ రహదారి పైకి ర్యాలీగా వచ్చి ఎన్ హెచ్ 216 పై మనువు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల, వర్ణ వ్యవస్థను పెంచి పోషించే మనుస్మతి రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25 న దహనం చేసి మానవ హక్కుల పరిరక్షణ కుడిగా నిలిచారన్నారు. నాటి స్ఫూర్తితో మానవ మనుగడకు అడ్డుగా నిలిచిన మనుస్మతి నీ దహనం చేద్దాం...మానవ హక్కులను కాపాడుద్దాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శరత్, పంతగడి నరసింహ మూర్తి, దేవరపల్లి ఏడుకొండలు, కాశి సింహాద్రివర్య, కాశి మూర్తి, ఊర్మిళ చక్రవర్తి, ఇసుకపట్ల శివ, రేవు త్రిమూర్తులు, కవి రవి నాయకులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో మనుస్మృతి ప్రతుల దహనం

తామరాకుతో పంచాయతీకి ఆదాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో ఊర చెరువు

గ్రామంలోని ఊర చెరువు ద్వారా పంచాయతీకి రూ.లక్ష పైన ఆదాయం లభించినట్లు పసలపూడి సర్పంచ్ కట్టా లక్ష్మి తెలిపారు. పసలపూడి గ్రామంలో ఉన్న ఊర చెరువును గ్రామస్తులు గతంలో మంచినీటి చెరువుగా ఉపయోగించుకునేవారు. కాలువ నీటిని చెరువులోకి మళ్లించి, ఆ నీటిని శుభ్రపరచి, మంచినీటిని గృహ అవసరాలకు వినియోగించుకునేవారు. కాలక్రమేణా అనేక ప్రాంతాలలో చెరువులు కనుమరుగైనా మండలంలోని పసలపూడి, సూర్యారావుపాలెంలో మాత్రం రెండు చెరువులు ఇప్పటికీ నీటితో కళకళలాడుతూనే ఉన్నాయి. పసలపూడి ఊర చెరువు తామర పువ్వులు, తామర ఆకులకు ప్రసిద్ధిగాంచింది. శ్రావణ మాసం, వినాయక చవితి వంటి పండుగలకు ఎక్కువగా కలువ పువ్వులు, తామర పువ్వులు వినియోగించడం కారణంగా వీటికి డిమాండ్ ఉంటుంది. ఆకులు మాంసం దుకాణదారులు పొట్లం కట్టేందుకు వాడుతారు. ఇది కొంతవరకు పర్యావరణ కాలుష్యం పెరగకుండా నివారించేందుకు కూడా ఉపయోగపడుతుంది. ప్రసిద్ధితోపాటు ఈ సంవత్సరం ఆదాయం కూడా సాధించినట్లు సర్పంచ్ తెలిపారు. చెరువు బహిరంగ వేలం ద్వారా సుమారు రూ.లక్ష పైగా ఆదాయం పంచాయతీకి లభించినట్లు సర్పంచ్ తెలిపారు. తామరాకుల వ్యాపారి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానంగా తామర ఆకులను మాంసం పొట్లం కట్టేందుకు వాడతారని, మాంసపు దుకాణదారులు తమ వద్దకు వచ్చి ఆకులు కొనుగోలు చేస్తారన్నారు. ఈ ఆకుల వ్యాపారం ద్వారా జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు.

అమ్మకానికి సిద్ధమైన ఆకులు

విద్యార్థులకు ప్రోత్సాహకాల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ప్రోత్సాహకాలు అందజేశారు. మాజీ ఎంపిపి ఊటుకూరి సుబ్రమణ్య స్వామి అధ్యక్షతన బండారులంకలో నిర్వహించిన సభలో సుమారు రూ.4 లక్షల నగదు, ఇంజినీరింగ్, డిప్లొమా చదువుతున్న దేవాంగ విద్యార్థులకు సంఘ పెద్దల సమక్షంలో పంపిణీ చేశారు. కోనసీమలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది దేవాంగ విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.2 వేల చొప్పున పంపిణీ చేశారు. విద్యా వ్యాప్తికి ప్రోత్సాహకంగా ఇస్తున్న ఈ రూ.2 వేలు భవిష్యత్‌లో రూ.5 వేలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తూ సంఘ మూల నిధిని రూ.కోటి సమకూర్చేందుకు దేవాంగ ప్రముఖుల సహాయ సహకారాలు తీసుకుంటున్నట్టు సుబ్రహ్మణ్య స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు చింతా శంకరమూర్తి, చింతా వీరభద్రేశ్వర రావు, పిచ్చిక శ్యామ్, ఉప్పుగంటి నాగమల్లేశ్వర రావు, బళ్ల వెంకటేశ్వరరావు, పిచ్చిక పోలిశెట్టి, కారుపర్తి సాయి, దైవపు నందయ్య, ములికి విఘ్నేశ్వరుడు, కార్టూనిస్ట్ మాడా రాము, బాసిన శివన్నారాయణ, చింతపట్ల గంగా సత్యన్నారాయణ, బళ్ల చక్రవర్తి, ఇనుమర్తి సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్రసాయికి మామిడికుదురు ప్రాజెక్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

రామచంద్రపురం హైస్కూల్లో నిర్వహించిన జిల్లా సాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మామిడికుదురు హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి శ్రీరామ్ రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర సాయి సైన్స్ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం ఎం.చిట్టినీడి నిరంజని తెలిపారు. అగ్రికల్చర్ ఇన్సక్ట్ టాపర్ ప్రాజెక్ట్ విద్యార్థి శ్రీరామ్, గైడ్ చొప్పల గోపిని ఎంఇఒలు ఎస్‌విఎస్.లక్ష్మీ నారాయణ, ఎం.వెంకన్నబాబు, హెచ్‌ఎం ఎం.నిరంజని అభినందించారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రశంసిస్తున్న ఉపాధ్యాయులు